A1TV NEWS

# ఆంధ్ర ప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 76 మంగళవారం సెప్టెంబర్ 19- 2023 పేజీలు 4. వేల :4 /

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం.

ఆంధ్ర ప్రగతి న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 18:
మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. లోక్ సభ మరియు అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే ఈ కీలక బిల్లును ప్రధాని అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ సోమవారం ఆమోదించింది. ఇంకా నాలుగు రోజుల పాటు నూతన పార్లమెంట్ భవనంలో ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులు చర్చకు రానున్నాయి.

ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల తొలి సమావేశం ముగిసిన తర్వాత సాయంత్రం 6:30 గంటలకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, పీయూష్ గోయల్, ప్రహ్లాద్ జోషి, ఎస్ జైశంకర్, నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్, నితిన్ గడ్కరీ, అర్జున్ రామ్ మేఘవాల్ తదితరులు హాజరయ్యారు. ఐదు రోజులపాటు జరగనున్న ఈ సమావేశాల్లో పలు పార్టీలు మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు.

కేబినెట్ నిర్ణయాలపై కొనసాగుతున్న ఉత్కంఠ.. అంతా గోప్యమే!

లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు 33 శాతం సీట్ల రిజర్వేషన్‌ను నిర్ధారించే బిల్లుకు ఈ సాయంత్రం కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని పలు వర్గాలు వెల్లడించాయి. అయితే ప్రభుత్వం దానిని ఇంకా ప్రకటించలేదు.

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో కీలక నిర్ణయాల దిశగా కేంద్ర ప్రభుత్వం సాగుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పలు కీలక బిల్లులకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు ఓబీసీ బిల్లును ఆమోదించనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో చరిత్రాత్మక నిర్ణయాలు ఉంటాయని ప్రధాని మోడీ పేర్కొన్న విషయం తెలిసిందే.

కేబినెట్ భేటీ కంటే ముందు పలువురు మంత్రులు కీలక సమావేశాలు జరిపారు. కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రి పీయూష్ గోయల్, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీ కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఆ సమావేశంలో బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా పాల్గొన్నారు.



అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది.

పార్లమెంటు ప్రత్యేక సెషన్‌లో 'వన్ నేషన్-వన్ ఎలక్షన్' బిల్లు, ఇండియాకు భారత్‌గా పేరు మార్చే తీర్మానం అనే రెండు అంశాలు చర్చకు రానున్నాయి. అయితే దీనికి సంబంధించి అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో రేపు రెండు రోజు సమావేశాలు కొనసాగనున్నాయి. ఈరోజు ప్రారంభమైన పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు సెప్టెంబరు 22 వరకు కొనసాగనున్నాయి. మంగళవారం పార్లమెంట్ కార్యకలాపాలు నూతన భవనంలో జరగనున్నాయి

## లోకేశ్ అరెస్ట్‌కు రంగం సిద్ధం అయిందా...?

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 18:



లోకేశ్ ను అరెస్ట్ చేయనున్నారని విస్తృత ప్రచారం ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న లోకేశ్‌లోకేశ్ రాజమండ్రి చేరుకోగానే అరెస్ట్ చేసేందుకు రంగం సిద్ధం చేశారని విస్తృత ప్రచారం.లోకేశ్ అరెస్ట్ కోసం ప్రత్యేక బృందాలు సిద్ధం చేశారని ప్రచారం.

మరోవైపు ఇప్పుడే తొందరపడి లోకేశ్ ను అరెస్ట్ చేయరంటూ మరో ప్రచారం చంద్రబాబు అరెస్ట్ తో ప్రభుత్వంపై పెద్ద ఎత్తున వెల్లువెత్తిన ప్రజా వ్యతిరేకత అరెస్ట్ చేస్తే పరిణామాలు ఏ విధంగా ఉంటాయని మదింపు చేపట్టినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారంప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాలకు అనుగుణంగా సీఐడీ వర్గాలు సమాయత్తమయ్యే అవకాశం ఫైబర్ గ్రిడ్ కేసులో ఇప్పటికే కొందరి అరెస్ట్‌అరెస్టయిన వారికి న్యాయస్థానాల్లో బెయిల్‌రెండేళ్ల నుంచి ఫైబర్ గ్రిడ్ కేసు పెండింగ్‌సోమవారం రాత్రి కి లోకేశ్ రాజమండ్రి చేరుకునే అవకాశం.

## ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కు అస్వస్థత.



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 18:
ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ అస్వస్థతకు గురయ్యారు. సోమవారం గవర్నర్ తీవ్రమైన కడుపునొప్పితో బాధపడ్డారు. అప్రమత్తమైన సిబ్బంది గవర్నర్ అబ్దుల్ నజీర్ ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. తాడేపల్లిలోని మణిపాల్ ఆసుపత్రిలో గవర్నర్‌కు చికిత్స కొనసాగుతోంది. వైద్యులు గవర్నర్‌కు మెరుగైన వైద్యం అందిస్తున్నారు. అల్ట్రా సౌండ్ సిటీ స్కానింగ్, బ్లడ్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నారు. గవర్నర్ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందనేది తెలియాల్సి ఉంది.

## మరో అడుగు ముందుకు వస్తున్న పవన్ కళ్యాణ్ లోకేష్.



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 18:
వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన టిడిపి కలిసి పోటీ చేస్తాయని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన ప్రకటన ఏపీ రాజకీయాల్లో కొత్త మార్పులకు దారి తీసింది. ఈ ప్రకటనను కొందరు సమర్థిస్తే, మరికొందరు వ్యతిరేకించారు. అధికార పార్టీ నేతలైతే.. ఊహించిందే అన్నారు. తాజాగా ఈ పొత్తులో మరో అడుగు ముందుకు పడుతోంది. ఈ నెలలో ఈ రెండు పార్టీలూ కలిసి... సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించుకోబోతున్నాయి. తద్వారా ఎలా ముందుకెళ్లాలి అనే దానిపై చర్చించుకోనున్నాయి. పవన్ కళ్యాణ్, నారా లోకేష్ రేపు రాజమండ్రి జైలులో చంద్రబాబుతో మరోసారి ములాఖత్ అయ్యేందుకు రెడీ అవుతున్నారు. సమన్వయ కమిటీలో సభ్యులుగా ఎవర్ని ఉంచాలి అనే అంశంపై ఆ ములాఖత్‌లో చర్చిస్తారని తెలిసింది. అందుకోసం ఈ రెండు పార్టీలూ ఇప్పటికే... కమిటీ సభ్యుల పేర్లతో ఓ లిస్ట్ రెడీ చేసుకున్నట్లు తెలిసింది.

ములాఖత్ తర్వాత.. టీడీపీ తరపున కమిటీలో సభ్యులుగా ఎవరుంటారో లోకేష్ స్వయంగా ప్రకటిస్తారు. అలాగే.. పవన్ కళ్యాణ్ కూడా ప్రకటిస్తారని తెలిసింది. ఆ తర్వాత.. ఆయా కమిటీల సభ్యులు.. పవన్ కళ్యాణ్, లోకేష్‌ని కలిసి.. కమిటీ సమావేశంలో ఏయే అంశాలపై చర్చించాలో తెలుసుకుంటారు. ఆ తర్వాత సమావేశం జరుగుతుంది. అందులో తీసుకునే నిర్ణయాల ప్రకారం.. ఈ పార్టీలు ముందుకు సాగుతాయి.

ఈ నెలలో జరిగే సమన్వయ కమిటీ సమావేశంలో... సీట్లకు సంబంధించి చర్చ ఉండదని తెలుస్తోంది. ఈ సమావేశంలో ప్రధానంగా చంద్రబాబును ఈ కేసును ఎలా బయటకు తేవాలి, ఎలా బెయిల్ రప్పించాలి, వైసీపీని రాజకీయంగా ఎలా ఎదుర్కోవాలి, ఎలాంటి ఆందోళనలు చెయ్యాలి, వారాహి, యువగళం యాత్రలను ఎలా ముందుకు తీసుకెళ్లాలి అనే అంశాలపై చర్చిస్తారని తెలుస్తోంది. చంద్రబాబు బెయిల్‌పై బయటకు వస్తే, అప్పుడు సీట్ల సర్దుబాటుపై చర్చిస్తారని తెలుస్తోంది.

## పార్లమెంట్లో చంద్రబాబు అరెస్ట్ అంశంపై చర్చ.

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ సెప్టెంబర్ 18:

టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు వ్యవహారం పార్లమెంటును తాకింది సోమవారం నుండి ప్రారంభమైన పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ప్రస్తుత భవనంలో చివరి రోజు కొనసాగాయి. రేపటి నుంచి పార్లమెంట్ కొత్త భవనంలో జరగనున్నాయి. ఈ సమయంలో టీడీపీ లోక్ సభా పక్ష నేత గల్లా జయదేవ్ పార్టీ అధినేత చంద్రబాబు అరెస్ట్ అంశాన్ని ప్రస్తావించారు. ప్రధాని జోక్యం కోరారు. వైసీపీ నేత మిథున్ రెడ్డి కౌంటర్ చేసారు. స్పీకర్ ఈ సమయంలో స్పష్టత ఇచ్చారు.

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్ట్ పైన టీడీపీ లోక్ సభలో లేవనెత్తింది. చంద్రబాబు అరెస్ట్ ఏపీ చరిత్రలో బ్లాక్ డే గా ఎంపీ జయదేవ్ పేర్కొన్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసారని పేర్కొన్నారు. అరెస్ట్ సమయంలో ఎలాంటి నిబంధనలు పాటించలేదని ఆరోపించారు. ఈ వ్యవహారంలో ప్రధాని, హోం మంత్రి అమిత్ షా జోక్యం చేసుకోవాలని కోరారు.

చంద్రబాబును ఇబ్బంది పెట్టేందుకు చౌకబారు ఎత్తుగడలు వేసారని విమర్శించారు. చంద్రబాబుకు డబ్బు అందినట్లు ఎలాంటి ఆరోపణలు చూపలేదన్నారు. రాజకీయ కక్ష్య సాధింపు చర్యలు ఆపేలా ప్రధాని చర్యలు తీసుకోవాలని కోరారు. చంద్రబాబును వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని గల్లా జయదేవ్ డిమాండ్ చేసారు.

గల్లా ప్రసంగం సమయంలో వైసీపీ లోక్ సభా పక్ష నేత మిథున్ రెడ్డి జోక్యం చేసుకున్నారు. కేసులో చోటు చేసుకున్న పరిణామాలను వివరించారు. ఇప్పటి వరకు చంద్రబాబు చేసిన అవినీతిని స్టేల ద్వారా తప్పించుకున్నారని చెప్పుకొచ్చారు. చంద్రబాబు ఈ కేసులో ప్రమేయం పూర్తి ఆధారాలతో నిరూపితం అయిందని చెప్పారు.

చంద్రబాబు పీఏకు ఐటీ నోటీసు ఇవ్వగా..ఆయన విదేశాలకు పారిపోయారని సభలో వివరించారు. ఈ కేసులో చేసిన అవినీతి సొమ్ము 80 షెల్ కంపెనీలకు మళ్లించినట్లు తేలిందని చెప్పుకొచ్చారు. ఇది పూర్తిగా అవినీతి కేసు అని..చంద్రబాబు ప్రమేయం పైన పూర్తి ఆధారాలు ఉన్నాయని మిథున్ రెడ్డి వివరించారు.

మిథున్ రెడ్డి ప్రసంగాన్ని టీడీపీ అడ్డుకొనే ప్రయత్నం చేసింది. ఇరు పక్షాల నుంచి స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ సమయంలో స్పీకర్ జోక్యం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి విచారణ కోర్టులో ఉన్న సమయంలో సభలో చర్చ సరికాదని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు బెయిల్ అంశం కోర్టు ముందు ఉందని..విచారణ చేసి కోర్టు నిర్ణయం తీసుకుంటుందన్నారు. కోర్టులో విచారణలో ఉన్న ఈ అంశం పైన సభలో చర్చకు అనుమతించనని స్పష్టం చేసారు.



## బరిలోకి నారా బ్రాహ్మణి.

**-తెరపైకి మళ్లీ ఫైబర్ గ్రిడ్ కేసు -లోకేష్ నూ అరెస్టు చేస్తారనే ప్రచారం.**

**-తప్పుడు ఆరోపణలతో నలుగురి అరెస్టు.-అందరికీ బెయిలు ఇచ్చిన హైకోర్టు.**

**-రెండేళ్ల కిందటే ఆగిపోయిన దర్యాప్తు.-అయినా.. మళ్లీ పావులు కదుపుతున్న సీఐడీ.**

**-దీటుగా ఎదుర్కోవాలని టీడీపీ నిర్ణయం.'-చంద్రబాబు అరెస్టు శాంపిల్ మాత్రమే.**

**-తర్వాతి వంతు లోకేశ్‌దే!' - మంత్రి గుడివాడ అమర్నాథ్.**

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 18:



"చంద్రబాబు నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడ్డారు. స్కిల్ డెవల్‌పమెంట్ ద్వారా వేలాది మందికి ఉద్యోగాలు వచ్చేలా చూశారు. అదే ఆయన చేసిన నేరమా? ఏ రోజూ మా అత్త భువనేశ్వరి బయటకు రాలేదు. ఈ రోజు వచ్చారు. రాష్ట్ర ప్రజలంతా మా కుటుంబ సభ్యులేనన్న ధైర్యం ఉంది. రేపు లోకేశ్‌నూ అరెస్టు చేసినా భయపడే ప్రసక్తే లేదు."

'చంద్రబాబునే కాదు... లోకేశ్‌నూ జైలుకు పంపిస్తాం!' ఇది వైసీపీ నేతలు ప్రభుత్వ పెద్దలు పదేపదే చేస్తున్న ప్రకటన! అంతేకాదు... చంద్రబాబు, లోకేశ్ లను వరుస కేసుల్లో ఇరికించి, అక్రమంగా అరెస్టు చేసి, ఎన్నికల దాకా రిమాండులోనే ఉంచాలనే వ్యూహం రచిస్తున్నట్లు ఇప్పటికే జోరుగా ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే టీడీపీ ఏం చేస్తుంది? అధినేత, ఆయన కుమారుడు ఇద్దరూ అరెస్టయితే ఎన్నికల సమయంలో ఏం చేయాలి? విశ్వసనీయ సమాచారం ప్రకారం... తెలుగుదేశం పార్టీ 'ప్లాన్-బీ' సిద్ధం చేసుకుంది. చంద్రబాబుతోపాటు లోకేశ్‌నూ అరెస్టు చేస్తే... 'నారా' వారి కోడలు, నందమూరి ఆడపడుచు బ్రాహ్మణి రంగంలోకి దిగి పార్టీ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బహుశా వచ్చే వారంలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది. స్కిల్ స్కామ్ పేరుతో చంద్రబాబును ఇప్పటికే అరెస్టు చేశారు. రిమాండ్‌ను అక్రమంగా ప్రకటించి, దానిని కొట్టివేయాలంటూ చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టు లో విచారణ జరగనుంది.

మిగతాది 4లో...

# చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా భూమా ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు.

### - 6వ రోజు దీక్షల్లో పాల్గొన్న ముస్లిం మైనార్టీ నాయకులు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 18:.
మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 6వ రోజుకు చేరుకున్నాయి. ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా సాగుతున్న దీక్షల్లో 6వ రోజు సోమవారం ముస్లిం మైనార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దీక్షలను దూదేకుల ఫెడరేషన్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి. బాబన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్ లో యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించిన చంద్రబాబును కక్షపూరితంగా, రాజకీయంగా ఎదుర్కొనలేక దొడ్డిదారిలో అర్ధరాత్రి వేళ అరెస్టు చేశారని విమర్శించారు. మైనార్టీలకు చంద్రబాబు హయాంలో షాదీ తోఫా, రంజాన్ లో ఉచితంగా 10 రకాల పండుగ సరుకులు, మైనార్టీలకు దుల్హన్ పథకం దుకాన్ మకాన్, మసీదు మరమ్మతులకు పెద్ద సంఖ్యలో మసీదులకు, దర్గాలకు లక్షల రూపాయలు అందజేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక మైనార్టీలకు ఇవ్వాల్సిన నిధులతో పాటు మసీదు నిధులను కూడా వాడుకున్న ఘనత జగన్ కే దక్కుతుందని విమర్శించారు. దుల్హన్ పథకాన్ని ఎత్తివేసి కల్యాణమస్తు పేరుతో పదో తరగతి వరకు నిబంధన పెట్టడంతో ముస్లిం మైనార్టీల్లో అతి కొద్దిమందికే ఆ అవకాశం దక్కిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ముస్లిం మైనారిటీలు జగన్ కు బుద్ధి చెప్పే సమయం వస్తుందని పేర్కొన్నారు. లాయర్ రామచంద్ర రావు మాట్లాడుతూతూ హైటెక్ సిటీ సృష్టికర్త చంద్రబాబు అని, ప్రపంచవ్యాప్తంగా చంద్రబాబు అరెస్టును నిరసిస్తున్నారని, ఇప్పటికైనా జగన్ ప్రభుత్వం కళ్ళు తెరిచి చంద్రబాబును విడుదల చేయాలని కోరారు.
6 వ రోజు దీక్షలో కూర్చున్న ముస్లిం మైనారిటీ నాయకులు,పట్టణ అధ్యక్షుడు మనియార్ ఖలీల్ అహ్మద్,34 వార్డ్ కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహబూబ్ వలి, షైక్ మస్తాన్ బాబా,అమాన్, వైస్ ప్రెసిడెంట్ ఆయుబ్ బాషా,8 వార్డ్ జియా,19 వార్డ్ కమల్ బాషా,అయ్యలూరు అలీ,షైక్ జైలన్,మహమ్మద్ పర్వేజ్,11 వార్డ్ అఫ్జల్, కానాల గ్రామ ముస్లిం నాయకులు,అయ్యలూరు గ్రామ ముస్లిం నాయకులు,35 వార్డ్ నూర్ బాషా,నబి రసూల్, హెడ్ మాస్టర్ ఉస్మాన్,గుల్లి బాషా,గౌస్ బేగ్,వహబ్,షైక్ బాబా ఫాక్రుద్దీన్,పఠాన్ మున్నా ఖాన్,చంద్ బాషా మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,మైనారిటీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం దీక్షను టీడీపీ రాష్ట్ర మైనారిటీ అధ్యక్షుడు ముస్తాక్ మౌలానా దీక్షలో పాల్గొన్నవారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు

# పాణ్యం రైల్వే స్టేషన్ నందు అన్ని రైళ్లను ఆపాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 18:
పాణ్యం రైల్వే స్టేషన్ నందు అన్ని రైళ్లను ఆపాలని, అలాగే రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ నంద్యాల ఎంపీ శ్రీ పోచా బ్రహ్మానంద రెడ్డి ని కలిసిన పాణ్యం మండల వైసీపీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, వైసీపీ నాయకులు చందమామ బాబు, శ్రీనివాస రెడ్డి, జాకీర్, ఎల్లగౌడ్, ప్రెసిడెంట్ వెల్డింగ్, కబడ్డీ గోపి, రమణ పాణ్యం మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ నందు కరోన సమయం నుండి విజయవాడ–హుబ్లీ, నంద్యాల–కర్నూల్ డెమో రైళ్లు తప్ప మిగతా ఏ రైళ్లు ఆగడం లేదు, దీనివల్ల ప్రజలు పడుతున్న అవస్థలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లిన పాణ్యం నాయకులు.



పాణ్యం నాయకులు ఇచ్చిన వినతి పత్రం చదివిన ఎంపీ గారు, లిపాణ్యం లో అన్ని రైళ్లు ఆగేలా, అలాగే రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటుకు పార్లమెంట్ సమావేశాల్లో మాట్లాడతానని, రైల్వే మంత్రి గారి దృష్టికి తీసుకెళ్తానని అని అన్నారు.
అలాగే పాణ్యం నాయకుల విజ్ఞప్తి మేరకు పాణ్యం మండల కేంద్రంలోని పాంచావిడి నుండి స్మశానం వరకు సీసీ రోడ్ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఎంపీ నిధుల నుండి ఇచ్చారని వైస్సార్సీపీ పాణ్యం మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి అన్నారు.

## సెప్టెంబర్ 18 న స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ గరికపాటి మల్లావధాని జయంతి.

ఆంధ్ర ప్రగతి డోన్ సెప్టెంబర్ 18:
డోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆద్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ గరికపాటి మల్లవదానిజయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళ్ళు అర్పించారు.వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారుశ్రీ గరికపాటి మల్లావధాని సెప్టెంబరు 18, 1899 కొవ్వూరులో సీతారామయ్య, వెంకటసుబ్బమ్మ దంపతులకు జన్మించాడు.మన దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, కవి, సంస్కృతాంధ్ర పండితుడు. ఆయన జాతీయోద్యమంలో మహాత్మాగాంధీ స్ఫూర్తితో పాల్గొన్నాడు. ఆయన కవిగా పదుల సంఖ్యలో పుస్తకాలను రచించారు.ఆయన చదువు మానుకొని సహాయ నిరాకరణోద్యమంలో చేరి గ్రామ గ్రామానికీ పోయి జాతీయగీతాలు రాసి, పాడి, బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ఉపన్యాసాలిచ్చి జనాన్ని మేలుకొలిపాడు.1930 లో గాంధీ గారి పిలుపు విని ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని జైలు కెళ్ళాడు.1947 లో సర్ సి.ఆర్.రెడ్డి కాలేజీలో తెలుగుపండితులుగా చేరి పెక్కుమంది శిష్య ప్రశిష్యులను సంపాదించి విశిష్ట భాషా సేవ ఒనర్చినాడు. గరికపాటి మల్లావధాని జనవరి 5, 1985 స్వర్గస్తులైనారు.ఇటువంటి మహనీయులను



ఎల్లవేళలా స్మరించుకుంటూ విద్యార్థి దశ నుండే సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

# ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

%ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 18:
జిల్లా కలెక్టర్ చేతుల మీద ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార అవార్డు గ్రహీతలకు రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల ఆధ్వర్యంలో క్లబ్ సభ్యుల చేత ఘన సన్మానం చేయడం జరిగిందని రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల అధ్యక్షులు దండే దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు దండే దస్తగిరి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సమాజంలో అత్యున్నత స్థానాన్ని, స్వేచ్ఛను ఇవ్వడం ద్వారా విద్యార్థులు మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని మంచి సమాజ స్థాపనకు దోహదపడతారని తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులైన మధుసూదన్ రాజు, సి.ప్రసాద్, సఫక్తుల, మెర్సీ మేరీ, పోతులూరు, రమాదేవి, పద్మావతి, వెంకటసుబ్బారెడ్డి, ఆదినారాయణ గార్లకు ఘన సన్మానం చేయడం జరిగింది. క్లబ్ పి.డి.జి శ్రీరామ్ మూర్తి, చేన్నపురెడ్డి, రామలింగారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ సుధా ప్రసాద్ రెడ్డి, సభ్యులు సుబ్బరామయ్య, కైలాసనాద్ రెడ్డి, నాగరాజు రావు, జయకృష్ణ, మాలపాటి రాజశేఖర్, విజయ శేఖర్ రెడ్డి, సత్యనారాయణ, సుధా మోహన్ రెడ్డి, మధుసూదన్ పాల్గొన్నారు.






## ఘనంగా కౌన్సిలర్ పురంధర్ కుమారుని

# పుట్టినరోజు వేడుకలు.

### - కార్తవీర్యార్జున పుట్టినరోజు వేడుకలు.- మున్సిపల్ సిబ్బందికి బట్టలు పంపిణీ.

### - వేడుకలకు డబ్బు వృదా చేయద్దు... పేదలను ఆదుకోండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 18:
తల్లిదండ్రులు చేయలేని పనులు మున్సిపల్ సిబ్బంది చేస్తున్నారని,వారి సేవలకు ఏమి ఇచ్చినా రుణం తీర్చుకోలేనిది అని కౌన్సిలర్ భీమన పల్లి పురందర్ కుమార్,మాజీ కౌన్సిలర్ భీమన పల్లి వెంకటసుబ్బయ్య లు పేర్కొన్నారు.కార్త వీర్యా ర్జున మొదటి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.వేడుకలు ఆర్భాటంగా లేకుండా మున్సిపల్ సిబ్బందితో కలసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది చేస్తున్న పనులు జన్మ మిచ్చిన తల్లిదండ్రులు కూడా చేయలేరని అన్నారు.కుల మతాలకు అతీతంగా వారు చేస్తున్న సేవలకు ఏమిచ్చినా తీర్చుకోలేమని అన్నారు.వేడుకల కు హంగామా చేస్తూ డబ్బు ఖర్చు పెట్టేకంటే ఇలాంటివారికి మనకు చేతనైన సహాయం చేస్తే వారి దీవెనలు అందుతాయన్నారు.ఆరవ వార్డులో పనిచేస్తున్న 24 మందికి నూతన వస్త్రాలు అందించడం సంతోషంగా వుందని అన్నారు.సేవ అంటే భీమన పల్లి కుటుంభం అని నిరూపించుకున్నారు.మొదటి తరం,రెండవతరం సేవలు చూస్తూనే వున్నాం.తాత,తండ్రి కి తగ్గ బుడతడు నా మొదటి పుట్టినరోజు ఆర్భాటంగా ,హంగామా వద్దు సేవచేయండి అన్న విధంగా కుటుంబంలో అందరికీ తెలిసే విధంగా బుంగమూతి పెట్టడంతో తాత,తండ్రి బుడతడు మనసులో వున్న ఆలోచనను ఆచరణలో పెట్టారు.వేడుకల్లో డబ్బు వృదా చేయకుండా ఇలా కొందరైనా చేస్తే కొందరికైనా మంచిజరుగుతుంది.

# బాబుతో నేను పోస్ట్ కార్డు ఉద్యమం.


### -అహమద్ హుసేన్ ఆద్వర్యంలో లక్ష పోస్ట్ కార్డులు పంపే ఉద్యమం.



ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు సెప్టెంబర్ 18:
టిడిపి జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్లో పెట్టిన సందర్భంగా ఆయన జైలు అడ్రస్ కు బాబుతో నేను పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించిన రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మోమిన్ అహ్మద్ హుస్సేన్ గారు.శ్రీశైలం నియోజకవర్గం నుంచి అహమ్మద్ హుస్సేన్ %ఉ% టీమ్ ఆధ్వర్యంలో బాబుతో నేను - లక్ష పోస్ట్ కార్డులు అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆత్మకూరు పరిసర ప్రాంతాల్లోని టిడిపి నాయకులు,కార్యకర్తల చేత బాబుతో నేను పోస్ట్ కార్డులు వ్రాయించి, పోస్ట్ ఆఫీస్ కార్యాలయం వద్ద పోస్ట్ బాక్స్ లో వేయడం జరిగింది.ఆ పోస్టు కార్డులో బాబుతో మేమంతా, 40 సంవత్సరాలుగా పార్టీ మారకుండా మీ వెంటే - ఎల్లప్పుడూ మీతోనే,బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ,బాబు గారు ధైర్యంగా ఉండండి మీకోసం దేశం కదులుతుంది... అనే నినాదాలు రాసి ఈరోజు దాదాపు 10,000 పోస్టు కార్డులు చంద్రబాబు నాయుడు చిరునామాకు పంపడం జరిగింది.

# మృతి చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకులకు నివాళి.

ఆంధ్ర ప్రగతి పాణ్యం సెప్టెంబర్ 18:
పాణ్యం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు బంగారయ్య గుండెపోటుతో మృతి చెందారు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి సోమవారం గ్రామానికి చేరుకొని బంగారయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చారు ఆయన వెంట మాజీ జడ్పిటిసి సభ్యుడు సద్దల సూర్యనారాయణ రెడ్డి కృష్ణారెడ్డి గ్రామ గ్రామ నాయకులు ఉన్నారు అలాగే తమ రాజు పల్లి గ్రామానికి చెందిన బత్తుల సుబ్బారెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన మృతదేహానికి




పూలమాలవేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులను అనారోగ్యానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ జెడ్పిటిసి సభ్యులు సూర్యనారాయణ రెడ్డి మండల వైఎస్సార్సీపీ నాయకుడు కరుణాకర్ రెడ్డి బాల్ రెడ్డి శేషయ్య తదితరులు ఉన్నారు.



# బంగారు అంగళ్ళ రోడ్డులో అలంకరణగా మారిన సీసీ కెమెరాలు

-లక్షల రూపాయలు కెమెరాలు ఏర్పాటు పనిచేయని వైనం. -గతంలో ఇదే రోడ్డులోని దొంగతనం సంచలనం సృష్టించింది.

- సీసీ కెమెరాలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 18:. గతంలో ఓ బంగారు అంగడికి సంబందించిన దొంగతనం కేసులో చేయని నేరానికి ఒక ముస్లిం మైనారిటీ కుటుంబం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోవడం రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన విషయం అందరికి తెలిసిందే.

అయితే ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకూడదనే ఉద్దేశంతో నంద్యాల స్వర్ణకార బులియన్ మర్చంట్ అసోసియేషన్ వారు వారి అసోసియేషన్ కు సంబందించిన అకౌంటు నుండి దాదాపు 3లక్షల రూపాయలు వెచ్చించి గాంధీచౌకు నుండి అమ్మవారిశాల కు ముందు వరకు 10 సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. అయితే వాటికి అయ్యే మేయింటనెన్స్ కు సంబందించిన విషయంలో అందుకు సంబంధించిన ఖర్చును నంద్యాల బులియన్ మర్చంట్ అసోసియేషన్ వారు కొద్దిరోజులు భరించారు. అనంతరం మెయిన్టెనెన్స్ భారం మోయలేక చేతులెత్తేశారు.



ఈ క్రమంలో జన సంచారం తిరుగుతూ ఎల్లప్పుడూ రద్దీగా ఉండే ఈ ప్రాంతానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి పెళ్లిల్లు,పండుగలకు సంబంధించి నిత్యం వేలాదిమంది ప్రజలు వస్తుంటారు. అలాంటి సమయం లో కొందరు నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, దొంగలు ఏదైనా జరగరాని సంఘటన జరిగితే మనకు పోలీసులకు వారి వివరాలు తెలుసుకునేందుకు వారిని వెంటనే పట్టుకునేందుకు సీసీ కెమెరాలు చాలా ఉపయోగ పడే అవకాశం ఉంది కానీ పనిచేయని కెమెరాలతో ప్రజలు అనుకుంటున్నా ప్రజలకు నష్టం వాటిల్లడమే గాక పోలీసు వారు కేసును చేదించలేకపోయే అవకాశాలు ఉన్నాయి.

అదే సమయంలో పోలీసు అధికారులు సైతం ప్రజలకు సిసి కెమెరాల పై అనేక సందర్భాల్లో అవగాహన కల్పించడం జరుగుతుంది.

ఎవరైనా ప్రజలు ఊర్లకు వెల్లవెలసిన పరిస్థితి వస్తే వ్యాపార సముదాయాల వారికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. ప్రజలు ప్రతిఒక్కరూ వినియోగించేలా అవగాహన కల్పిస్తున్న పోలీసు అధికారులు బంగారం అంగళ్ళ వీధిలో తగు చర్యలు తీసుకొని సీసీ కెమెరాలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

కాబట్టి భవిష్యత్తులో ఎలాంటి చోరీలు జరిగినా అలాంటి పరిస్థితుల్లో సీసీ కెమెరాల పనితీరు ఎంతో అవసరమౌతాయి.

సోమవారం నుండి శ్రీ వినాయక చవితి ఉత్సవాలు మొదలైయ్యాయి ఈసందర్భంగా ప్రజలు,భక్తులతో వ్యాపారానికి బంగారు నగలు కొనుగోలు, వస్త్రాలు,గృహమునకు సంబందించిన సరుకులకు పూజ సామాగ్రి కొనుగోలు వచ్చిన వారితో ఈ ప్రాంతం రద్దీగా ఉంటుంది. ఈ బంగారు అంగల్ల మెయిన్ రోడ్డులో పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఏదైనా జరగరాని సంఘటనలు జరగక ముందే, ఎవరికి ఎలాంటి నష్టాలు కలుగక ముందే ప్రభుత్వాధికారులు, నాయకులు, పోలీసు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తక్షణమే సీసీ కెమెరాలు సరిచేసి వాటి పనితీరును మెరుగుపరుస్తు పని చేసేలా చూడాల్సిందిగా పలువురు ప్రజలు కోరుతున్నారు.

# పేద ప్రజల కోసం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన నవ జ్యోతి హ్యూమన్ రైట్స్ అధినేత.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 18. అవినీతి అధికారుల అరాచకాలకు అడ్డుకట్ట వేసేందుకు భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన నవజ్యోతి హ్యూమన్ రైట్స్ అదినేత పల్ల బాలమద్దిలేటిఏ బాలు, బొగ్గు లైన్ మరియు ఇస్లాంపేట పేద ప్రజలు పెట్రోల్ పోసుకొని ఫ్యాన్లకు ఉరేసుకునో రకరకాల బలవన్ మరణానికి పాల్పడవద్దని మీ ఇళ్లకు ఎప్పటికీ నవజ్యోతి హ్యూమన్ రైట్స్ అండగా ఉంటుంది ఈ విషయమై ఎంత దూరమైనా వెళ్లడానికి సంసిద్ధంగా ఉన్నాం కావున దయచేసి ఎవరు కూడా బలవన్ మరణాలకు పాల్పడవద్దని తెలియజేస్తున్నాను. ఇందు విషయమైబొగ్గులైన్ మరియు ఇస్లాంపేట నిరుపేద ప్రజల స్థిర నివాసమైన తమ ఇళ్లను ఖాళీ చేయించాలని చూస్తున్న ఏపీ రెవెన్యు ప్రిన్సిపల్ సెక్రెటరీ,రైల్వే గుంటూర్ డివిజనల్ మేనేజర్, నంద్యాల జిల్లా కలెక్టర్, నంద్యాల డి ఈ ఆర్ అండ్ బి , నంద్యాల ఆర్డీవో నంద్యాల మున్సిపల్ కమిషనర్, నంద్యాల ఎమ్మార్వో నంద్యాల 3 టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ పై భారత దేశ సర్వోన్నత న్యాయస్థానం సుపరీంకోర్టు లో కేసు ఫైల్ చేసి ఆంధ్రప్రదేశ్ నంద్యాల జిల్లా నంద్యాల



టౌన్ లోని బొగ్గు లైన్ మరియు ఇస్లాం పేట నిరుపేదలకు అండగా నిలిచిన నవజ్యోతి హ్యూమన్ రైట్స్ అధినేత %ు% ఛైర్మెన్ పల్ల. బాల మద్దిలేటి ఏ బాలు ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బోగ్గులైన్ మరియు ఇస్లాంపేట పేద ప్రజల ఇళ్లను ఖాళీ చేయించడానికి పోలీస్ అధికారులు రెవెన్యూ అధికారులు మున్సిపాలిటీ అధికారులు ఆర్ అండ్ బి అధికారులు రైల్వే అధికారులు మరియు కొందరు రాజకీయ నాయకులు తమపై పెట్టని కేసు లేదు చేయని అక్రమ అరెస్ట్ లేవు బెదిరింపులు లేవు అయినప్పటికీ ఎటువంటి కేసులకు భయపడకుండా ఎటువంటి అక్రమ అరెస్టులకు భయపడకుండా ఎటువంటి బెదిరింపులకు భయపడకుండా పేద ప్రజలకు ఇచ్చిన మాటను డాక్టర్ బాబా సభ అంబేద్కర్ పెట్టుకున్నా ఆశయాలను నిలబెట్టుకోవడానికి తమ ఊపిరి ఉన్నంతవరకు అర్నిశలు పోరాడుతామని అవసరమైతే ప్రాణ త్యాగానికైనా వెనకాడబోమని ఈ విషయమై తాము ఈరోజు సుప్రీమ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసి ఆ ఫిట్షన్లో బొగ్గులైన్ మరియు ఇస్లాంపేట నిరుపేద ప్రజల స్థిర నివాసమైన తమ ఇళ్లను తమకే రిజిస్టర్ చేయవలసిందిగా కోరడమైందని కావున బొగ్గులేని మరియు ఇస్లాంపేట పేద ప్రజలు ఎటువంటి బలం మరణాలకు పాల్పడవద్దని బరోసా ఇచ్చినా నవాజ్యోతి హ్యూమన్ రైట్స్ అదినేత,ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రసిడెంట్ దాసరి. పరమేష్, మరియు హెడ్ ఆఫీస్ క్లర్క్ వేల్పుల సామన్న వున్నారు.



# సియం పర్యటనను విజయవంతం చేయండి.

--1000 మందితో పోలీసు బందోబస్తు ఏర్పాట్లు.

--జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మరియు జిల్లా ఎస్పి కె.రఘువీర్ రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 17: రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి చిన్న పొరపాట్లకు తావివ్వకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకొని చర్యలు తీసుకుని సీఎం పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో ఈనెల 19న సీఎం పర్యటన పకడ్బందీ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి కార్యక్రమాల పరిశీలకులు తలశిల రఘురాం, జిల్లా ఎస్.పి రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమంలో ఎలాంటి లోపాలు లేకుండా సూక్ష్మస్థాయిలో పరిశీలించుకుని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. బందోబస్తు, బహిరంగ సభావేధిక, హెలిప్యాడ్ లలో ప్రోటోకాల్ ప్రకారం అధికారులకు అప్పగించిన పనులను పరిశీలిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్, మీటింగ్ సమీపాల్లో ఏర్పాటు చేసిన సేఫ్ రూముల్లో అత్యవసర మందులతో పాటు నిపుణులైన డాక్టర్లు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ, జిల్లా ఆసుపత్రి వైద్యాధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు అవసరమైన జనరేటర్లను సిద్ధంగా ఉంచుకోవాలని ఏపీఎస్పిడిసిఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లా ఎస్పి కె.రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి భద్రత దృష్ట్యా అన్ని భద్రతా చర్యలు చేపట్టామన్నారు. బందోబస్తును వివిధ కేటగిరిలుగా విభజించి, భద్రత ఏర్పాట్లు చేసామని,ఒక్కొక్క విభాగానికి ఒక్కొక్క పోలీసు ఉన్నతాధికారిని బాధ్యులుగా నియమించామన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. సుమారు 1000 మంది పోలీసు అధికారులతో బందోబస్తు ఏర్పాట్లు చేపట్టామని ఎస్పీ వివరించారు.

అంతకుముందు హెలిప్యాడ్, బహిరంగ సభా వేదికలను వారు పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పుల్లయ్య, %ూా+% డైరెక్టర్ రంగబాబు, అన్ని శాఖల జిల్లాధికారులు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి జె.వి సంతోష్, డోన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ద

# మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు.




ఆంధ్ర ప్రగతి పాణ్యం సెప్టెంబర్ 18:

సోమవారం పాణ్యం నియోజకవర్గం లోని పాణ్యం టీడీపీ ఆఫిసు నందు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పిలుపు మేరకు నీతోనే బాబు.మేము సైతం. అనే అంశం మీద రిల్లే నిరాహార దీక్షలు చేపట్టడం జోరిగింది ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధులు గా శ్రీ గౌరవనియరాలు గౌరు చరిత్ర రెడ్డి గారు హాజరై ప్రశాంగించారు. ఒక వ్యక్తి 2018 లో చంపబడ్డాడు అని .. ఇంకొకరిపై 2023 లో నేరం మోపారు .. కానీ వారు చనిపోయాడు అని చెబుతున్న వ్యక్తికి ఏమీ కాలేదు .. ఇప్పటకీ వారి కళ్ల ముందే హ్యాపీగా వున్నాడు.. అది చూడకుండా .. హత్య ఎలా జరిగింది దానికి వాడిన ఆయుధం ఏంటి అని వెతుకుతున్నారు ! ఇంకో విచిత్రమేంటంటే 2021 లో కూడా ఆ వ్యక్తి బాగున్నాడని వీరే సర్టిఫికెట్ ఇచ్చారు .. కానీ ఇప్పుడు వచ్చి 2018 లో చనిపోయాడంటున్నారు ..కానీ అతను ఇప్పటకీ హ్యాపీగా వున్నాడు ! మీరు ఇల్లు కట్టుకుంటుంటే .. మీ ఇంటికి ఇటుకలు ఇతర సామాగ్రి తెచ్చిన లారీలు ఇన్వాయిస్ టాక్సెస్ కట్టారా అని మీరు చెక్ చేస్తారా ? ఆ లారీ వాళ్లు టాక్స్ కట్టకపోతే మీ ఇల్లు తప్పుడు ఇల్లు అవుద్దా ?

నన్ను సిమెన్స్ నుండి తొలగించారని ఆరోపిస్తున్నారు .. ఈ విషయం సిమెన్స్ తో చెప్పించగలరా ? నేను అఫిషియల్ గా సిమెన్స్ కి రిజైన్ చేసింది 2016 లో .. కానీ సిమెన్స్ రిక్వెస్ట్ తో 2018 దాకా వర్క్ చేశాను !

ఇటువంటి హెరాస్మెంట్స్ నన్ను నా కుటుంబాన్ని మాత్రమే కాదు .. ఈ సెంటర్స్ ద్వారా ట్రైనింగ్ పొందిన లక్షల మందిని హెరాస్ చేస్తుంది .. ఎందుకంటే వారు పొందిన ట్రైనింగ్ సర్టిఫికెట్స్ స్కామ్ వ్యాలీడ్ కాదు అని వారు ఇప్పుడు పని చెస్తున్న కంపెనీలు అంటే పరిస్తితేంది ? ఈ కార్యక్రమం లో పాణ్యం మండలం టీడీపీ అధ్యక్షుడు గణపం జయరామిరెడ్డి,లాయర్ బాబు. రమణ మూర్తి. ఇల్లూరి భూపాల్. తమ్మరాజు పల్లె మరియు కాందికాయపల్లె గ్రామం నుండి టీడీపీ నాయకులు కార్యకర్తలు రిల్లే నిరాహార దీక్ష లో పాలొగొన్నారు వీరికి పాణ్యం టీడీపీ ఇంచార్జి గౌరు చేరుత రెడ్డి వీరికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమిపచేశారు. గ్రామాల మళ్ళీ నరేంద్రనాథ్ రెడ్డి,మిల్టరి సుబ్బారెడ్డి.

